www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 86 | ఆదివారం | 19, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



### తిరుమలలో వరుస దుర్ఘటనలపై

## కేంద్ర ప్రభుత్వం సీరియస్

**క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ సెక్రటరీ రాక**

తిరుమల,జనవరి18(వార్త వేదిక సూర్య): కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది.

మిగతా 7లో..

## త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం



- మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణం
- మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్ హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటి

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాల యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి ఎస్. హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను

మిగతా 2లో..




## డేటా సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

- సింగపూర్ లో సీఎం బృందం రెండో రోజు పర్యటన
- హైదరాబాద్లో ఏఐ ఆధారిత అత్యాధునిక డేటా సెంటర్
- రూ. 3500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజు సింగపూర్ పర్యటన విజయవంతమైంది. రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీరాన్‌పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్‌క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ఆఫీస్ ను సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అదే సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్ టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్లో ఏర్పాటు చేసే అత్యాధునిక అర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా సెంటర్ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటాసెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది. దాదాపు రూ.3,500 కోట్ల పెట్టుబడు లతో ఈ ప్రాజెక్టు చేప ట్టేందుకు ఆ కంపెనీ ముందుకురావటం తెలం గాణలో ఉన్న మౌలిక సదుపాయాలను, ప్రపంచ స్థాయి అనుకూలతలను చాటి చెప్పింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో..



## సంఘ్‌కు చెందినవారే అధ్యక్షులుగా ఉండాలనే రూల్ లేదు

- అధ్యక్ష పదవికి ఎంపీ ఈటల రాజేందర్ కూడా అర్హుడే
- ఫ్లైట్ రేట్లు మేము పెంచింది కాదు
- అసద్‌ను ముస్లింలే వ్యతిరేకిస్తున్నారు
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని అంటే చెంప చెల్లుమనిపించండి
- నా వార్త మూడో పేజీలో సింగిల్ వార్త వస్తుంది
- అదే రేవంత్ రెడ్డి మేడ్చల్ వరకు మెట్రో అనగానే ఆ వార్తను బ్యానర్ వేస్తారు
- మేము కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తున్నాం దాన్ని మీడియా గ్రహించాలి
- మా పార్టీ క్యాండిడేట్ నియామకం మా ఇష్టం
- కేటీఆర్ సుప్రీంకోర్టు జస్టిస్ అయ్యారు
- మీడియాతో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):బీజేపీ అధ్యక్షులుగా ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారే కావలసిన అవసరం లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అధ్యక్ష పదవికి ఎంపి ఈటల రాజేందర్ కూడా అర్హుడేనని వ్యాఖ్యానించారు. మెగాస్టార్ చిరంజీవి తన ఆహ్వానం మేరకే సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారని, ఇంకా చాలామంది సినీనటులతో పార్టీకి సంబంధాలున్నాయన్నారు. ఈమధ్య కేటీఆర్ సుప్రీంకోర్టు జడ్జి

మిగతా 2లో..

### 26 నుంచి రైతుల ఖాతాల్లో

## డబ్బులు జమ




- వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా
- సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్
- 200% కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం
- విద్యుత్ శాఖ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న డి.ఏ విడుదల చేస్తూ వేదిక నుంచి ఉత్తర్వులు జారీ చేసిన డిప్యూటీ సీఎం
- రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లో 92 మంది అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ గా, తెలంగాణ విద్యుత్ సరఫరా సంస్థలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): అబద్ధాల మీద పుట్టిన రాజకీయ పార్టీ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రజలకు భ్రమలు కల్పించి బతికింద్రు. ఇప్పుడు మళ్లీ అవే అబద్దాలతో ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుంద్రు

గత ప్రభుత్వం అప్పులు చేసి ఆర్థిక విధ్వంసం చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 15వ తేదీ తర్వాత జీతాలు ఇచ్చే స్థితిలోకి నెట్టివేస్తే.... ఒకటవ తేదీన జీతాలు ఇచ్చే స్థితికి ఈ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చింది. నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా గాలికి వదిలేస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేయగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుంచి పది లక్షలకు పెంచి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతుందో లేదో తెలుసుకోవడానికి మీ మహిళలను ఎక్కించండి. టికెట్ అడిగితే మమ్మల్ని అడగండి. లేకుంటే మీరు బస్సు ఎక్కి చూడండి కాంగ్రెస్ అమలు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కనిపిస్తుంది. 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీ కొరకు 22 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానిది

ఎన్నికల ముందు రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా గత పాలకులు ఎగ్గొడితే, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఒకే రోజు 7624 కోట్ల రూపాయలను జమ చేసింది. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నాం. 8400 కోట్ల రూపాయలు రైతు భరోసా

మిగతా 2లో..

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ



- సినిమా నిర్మాణంలో హైదరాబాదును ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తాం
- గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొం దించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహిం చాలనే లక్ష్యంతో అవార్డులు

మిగతా 2లో..

### భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ

## రాజ్యాంగ విరుద్ధమే

- పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్‌లో రాహుల్

పాట్నా,జనవరి18(వార్త వేదిక సూర్య): దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకు పడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని



పాట్నాలో జరిగిన‘ సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ‘ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ‘బీజేపీ, ఆర్ఎస్ఎస్

మిగతా 7లో..



### ఎన్టీఆర్ అంటే 3 అక్షరాలు కాదు..

## ప్రభంజనం!

- భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం... వస్తుంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ఏపీలో సంక్షేమ పథకాల అమలు
- తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ
- ఎన్టీఆర్ ఘాట్‌లో మంత్రి నారా లోకేష్ ఘన నివాళి

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగు జాతి చరిత్రలో ఓ ప్రభంజనం. సినిమాల్లో, రాజకీయాల్లో నెం.1గా నిలచిన వ్యక్తి. అన్నిరకాల సినిమాలు చేసి తనదైన ముద్రవేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ప్రభంజనం సృష్టించి తెలుగుదేశం పార్టీ(టీడీపీ)ని అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

ఎన్టీఆర్ 29వ వర్థంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో తల్లి భువనేశ్వరితో కలిసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ మారుమోగింది. అనంతరం ఘాట్ వద్ద

మిగతా 2లో..

### చెత్తబుట్టలో 11 లక్షల

## ప్రజాపాలన దరఖాస్తులు




- పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర
- మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదు
- చివరి హామీ చేయూతకు దిక్కు లేదు
- పాపం రేవంత్ రెడ్డిది, శాపం అధికారులకు
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో 26 జనవరి నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తా మని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలి అనే చూస్తున్నట్లుంది. అందరికీ పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగనామాలు పెడుతున్నడు రేవంత్ రెడ్డి. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదు, చివరి హామీ చేయూతకు దిక్కు లేదు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి. అన్నింట్లో కోతల విధింపే.దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లు, జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూప్రజలను మోసం చేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం. రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నాం. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నరు. పాపం రేవంత్ రెడ్డిది, శాపం అధికారులకు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లో జరగాలి.

మిగతా 2లో..

## ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యనే



- బ్యాంకులోనే అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత
- పంట ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్న తెలంగాణ ఈరోజు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నది
- పెరుగుతున్న రైతు ఆత్మహత్యలకి కాంగ్రెస్ రైతులకు చేసిన మోసమే కారణం
- ఆత్మహత్యలు వద్దంటూ తెలంగాణ రైతన్నలకు బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదుపూర్‌కు చెందిన జాదవ్ దేవరావ్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి ఆ రైతు బలన్మరణానికి పాల్పడ్డాడంటే, ఆ రుణభారం

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# బీజే ఎంసీలో పారిశుద్ధ్యనికి పెద్ద పీఠ

**- కమిషనర్ శరత్చంద్ర**


**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ దర్గా ఖలీజ్ ఖాన్, 21 డివిజన్ కాళీ మందిర్ ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులు, 22వ డివిజన్ కాళికానగర్లో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో చెత్తను సేకరించెందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. మన పరిసరాల పరిశుభ్రత మన చేతుల్లోనే ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా తౌఫీక్, నరేందర్, నవీన్, రాము పాల్గొన్నారు.

# నిరుద్యోగులు,యువతకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

**సెట్విన్ శిక్షణ కేంద్రం కో-ఆర్డినేటర్ ఎం.సరిత.**

**నల్లగొండ బ్యూరో, జనవరి 18 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగులకు, యువతకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సెట్విన్ శిక్షణ సంస్థ ఇన్చార్జ్ ఎం.సరిత






తెలిపారు.నిరుద్యోగ యువతీ,యువకులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, ఎంఎస్ ఆఫీస్, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్,ప్లంబర్, సెల్ రిపేరింగ్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కోర్సులను బట్టి మూడు నెలల నుంచి సంవత్సరం పాటు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం వేళలో వర్కింగ్ టీచర్స్ కు టీచర్ ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కోర్సులు పూర్తిచేసిన తర్వాత స్వయం ఉపాధి పొందవచ్చని, తమ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నిరుద్యోగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ సెంటర్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# డేటా సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి..

త్వరలోనే హైదరాబాద్ డేటా సెంట ర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులను అభినం దించారు. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయ న్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మించాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరు తుందని అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ డేట్ హబ్గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది.

ఈ కంపెనీ పదేండ్లలో మన దేశంలో ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలనే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడు తోంది. దశాబ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టు బడులు పెడుతుందని అంచనా.

# త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం. ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.

హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే మొదటి దశలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నాం. లబ్దిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగిఉంటాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.

# ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యనే

(మొదటి పేజీ తరువాయి)

అతన్ని ఎంత మానసిక వేదనకు గురిచేసిందో అర్థమవుతోంది. ఆ అన్నదాత నిండు జీవితం బలికావడానికి రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరిట చేసిన మహామోసంతోపాటు రైతు వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమన్నారు. పదేళ్లపాటు రాజుగా బతికిన రైతన్న ఈరోజు ఇందిరమ్మ రాజ్యంలో అవస్థల పాలైతూ, ఆరిగోశ పడుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు తీరక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నా కనికరం లేని కాంగ్రెస్ సర్కారులో ఏమాత్రం చలనం లేదు. అధికారంలోకి రాగానే రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి మాట తప్పడం, రైతు భరోసా ఎత్తకొట్టడం వల్లే దేవరావ్ అనే రైతు అన్యాయంగా బలయ్యారన్నారు.ఇది ఆత్మహత్య కానే కాదు... ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యగానే తెలంగాణ రైతాంగం భావిస్తుందన్నారు. దేవరావ్ మరణానికి కారణమైన ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలన్నారు.

# 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

(మొదటి పేజీ తరువాయి)

కోసం వెచ్చించడానికి ప్రాథమిక అంచనా వేసి ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో ఈ డబ్బులను జమ చేయబోతున్నాం.

భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఈనెల 26 తర్వాత మొదటి విడత ఇన్స్టాల్మెంట్ డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నాం.

పది సంవత్సరాల్లో డైట్ చార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే.., విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా ఆలోచించి 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో పాటు 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం

ఈ రాష్ట్రానికి లక్ష కోట్లు పెట్టుబడులు తీసుకురావడానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ వెళ్లారు. గత పర్యటనలు దావోస్ వెళ్లి 46 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు ఈ రాష్ట్రానికి తెచ్చారు. విలాసాలకు అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టం. సంపద సృష్టించి, సృష్టించిన సంపదను ప్రతి ఒక్కరికి పంచడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంవిద్యుత్ శాఖ ముందు ఉన్న సవాళ్ళను అధిగమించి నిరంతరం నాణ్యత విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. మార్చి 8న 15,623 మెగావాట్ల డిమాండ్‌ను తట్టుకొని విద్యుత్ సరఫరా చేసిన శక్తి తెలంగాణ విద్యుత్ శాఖకు ఉందని చాటి చెప్పాం. హైదరాబాద్ నగర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు, కొత్తగా రానున్న పరిశ్రమల ఏర్పాటుకు పెరుగనున్న విద్యుత్ డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని, 2029 30 నాటికి 22,448 మెగావాట్లు, 2034 -35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ విద్యుత్ సరఫరా చేయడానికి కసరత్తు చేపట్టాము. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురాకుండా గాలికి వదిలేసింది. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చి 2035 సంవత్సరం నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు పోతున్నది. రాష్ట్రంలో 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నాం. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నది

వ్యవసాయ పంపుసెట్ల ద్వారా రైతులకు అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించి 8729 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ నుంచి రైతుల పక్షాన డిస్కములకు చెల్లిస్తున్నది. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 148.5 కోట్లు, ఇప్పటివరకు విద్యుత్ శాఖకు 1485 కోట్ల రూపాయలను చెల్లించింది. రాష్ట్రంలో 25 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ గ్రామాలుగా మార్చబోతున్నాం. వ్యవసాయ పంపు సెట్లకు, గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయబోతున్నాం.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధ నలపై కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తబుట్టలో 11 లక్షల ప్రజాపాలన దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపారు. ఆన్‌లైన్‌లో మీ సేవలో కొన్ని లక్షల మంది దర ఖాస్తులు చేసుకున్నరు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తులు చేశారు. ఆ దరఖాస్తులు అన్నీ చెత్తబుట్టలో వేశారు. 11 లక్షల దరఖాస్తులు ప్రజాపాలనలో వస్తే ఎందుకు పరిశీలించడం లేదు? మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎందుకు పరిశీలించడం లేదు? కుల గణన సర్వే చేసేటప్పుడు ఇది ఆప్షనల్, బలవంతం లేదు. ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చు అన్నరు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నరు.

నా నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110 మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారు. లిస్టులో 40 మంది పేరు మాత్రమే ఉంది. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లు వచ్చాయి. మాకేం తెల్వదు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆందోళనలో ఉన్నరు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డుల విషయంలో మా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. పదేళ్ల మా పాలనలో 6,47,479 రేషన్ కార్డులును ఇచ్చాం. 20,69,033 మంది లబ్ధిదారులు అదనంగా రేషన్ ఇచ్చినం.

కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించారు. నిరుపేదలకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఆదాయ పరిమితి సడలించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారు. అంగన్ వాడీలు, ఆశాలు, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పేద వర్గాలకు లాభం జరగాలని నిర్ణయం తీసుకున్నరు. ఎక్కువ మందికి ఇవ్వాలనే ఆలోచన మాది. ఎక్కువ మందికి కోత పెట్టే ఆలోచన మీది. గడిచిన పదేండ్లలో ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరానికి సగటున 5.42శాతం ఉందని, పది సంవత్సరాలకు గాను సుమారు 69.60శాతం ద్రవ్యోల్బణం రికార్డు అయినట్లుగా OECD & World Bank స్పష్టం చేసింది. దీని ప్రకారం, 1.7 రెట్లు ధరలు పెరుగుదల నమోదైనట్లు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 2.55లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షా 50వేలు, ఈ నాటి 2.55లక్షలతో సమానం.

అదే విధంగా పట్టణ ప్రాంత 2లక్షల ఆదాయ పరిమితిని, ద్రవ్యో ల్బణం ప్రకారం గుణిస్తే 3.40లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షల ఆదాయం, నేటి 3.40లక్షలకు సమానం. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని అనుసరించి రేషన్ కార్డుల కోసం కుటుంబ ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో 2.55లక్షలుగా, పట్టణ ప్రాంతాల్లో 3.40లక్షలుగా సవరించి పెంచాలని, తద్వారా పేదలందరికీ లబ్ది చేకూరే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ద్రవ్యోల్బణం లెక్కల ఆధారంగా పరిగణించి రేషన్ కార్డులు ఇస్తే ఎంతో మంది నిరుపేదలు రేషన్ కార్డులు పొందుతారు. మా ప్రభుత్వ నిర్ణయం వల్ల జర్నలిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు, చిరు ఉద్యోగులు ఇలా ఎంతో మంది తెల్ల రేషన్ కార్డులు పొందారు. అభయహస్తం మేనిఫెస్టోలో రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 400 రోజులు గడుస్తున్నా అతీగతీ లేదు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది. కుటుంబానికి 20కేజీలే ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6కేజీలు ఇచ్చినం.

ఉదాహరణకు 2014లో అంగన్ వాడీల వేతనం రూ.4200 ఉండేది. కేసీఆర్ ప్రభుత్వం మూడు దఫాలుగా పెంచి వారి వేతనాన్ని రూ. 13,650కి చేర్చింది. 2014లో వీరి వార్షికాదాయం 50,400 ఉండగా, పెరిగిన వేతనం ప్రకారం ఇప్పుడు వారి వార్షికాదాయం రూ. 1,63,800. రేషన్ కార్డుల జారీలో 2014 నిబంధనలను అనుసరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతీ అంగన్ వాడీకి రేషన్ కార్డులు రానట్లే.

అదే విధంగా ఆశాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, చిరు ఉద్యోగులకు మీ ప్రభుత్వ అశాస్త్రీయ నిబంధనల వల్ల రేషన్ కార్డులు రాని దుస్థితి నెలకొంది. పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నది. పెరిగిన ధరలకు అనుగుణంగా అర్హత పరిమితిని పెంచి పేదలకు లాభం చేయాలి. 28వ తేదీ నుంచి గ్రామ సభల్లో రేషన్ కార్డుల గురించి ప్రశ్నించాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి.

అర్హులకు వచ్చే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. మళ్లీ దరఖాస్తులు పెట్టాలి అంటున్నరు. యాడాది కింద పెట్టిన దరఖాస్తుల పరిస్థితి ఏమిటి రేవంత్ రెడ్డి? షరతులు లేకుండా మీసేవ, ప్రజాపాలన, కుటుంబ సర్వే దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నం.

ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తరట.

ఇదేం న్యాయం. వ్యవసాయ కూలీలు నిర్ణయించాల్సింది గ్రామాల్లో. ఎవరు కూలీ పోతున్నరో అడగాలి. అంతేగాని కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గం. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నడు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మా పార్టీ తరుపున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా ఆదుకుంటం.

వాయిదా వేసుకోనైనా అర్హులందరికి రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. లేదంటే గ్రామ గ్రామాన నిరసనలు తప్పవు. ప్రభు త్వాన్ని ఎక్కడిక్కడ నిలదీయాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం.

# ఎన్టీఆర్ అంటే 3 అక్షరాలు కాదు.. ప్రభంజనం!

(మొదటి పేజీ తరువాయి)

సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఆనాడు తెలుగువారంటే మదరాసీలు అనే వారు. తెలుగుజాతి గర్వించే విధంగా మనగళాన్ని ఢిల్లీలో విన్పించారు. ఆయనను అన్యాయంగా బర్త్ రఫ్ చేస్తే తెలుగుజాతి యావత్తు ఏకతాటిపైకి వచ్చి పోరాడి తిరిగి ముఖ్యమంత్రిని చేశారు. ఎన్టీఆర్ భారతరత్న డిమాండ్ ఉంది, కేంద్రంతో మాట్లాడుతున్నాం, తప్పనిసరిగా ఇస్తారని ఆశిస్తున్నాం.

### తెలంగాణాలో పార్టీని పునర్నిర్మిస్తాం

ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక విశ్రమించకుండా పేదల కోసం రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి సంస్కరణలు తీసుకువచ్చారు. ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలు కేవలం ఆకలి తీర్చడానికే కాదు, పక్కాగృహ నిర్మాణం, జనతా వస్త్రాల పథకాలను తెచ్చారు. వాటిని మేం ముందుకు తీసుకెళ్తున్నాం. ఇప్పుడు కాలం మారింది, మారిన అవసరాలను పరిగణనలోకి తీసుకొని కొత్త పథకాలను ఏపీలో అమలు చేస్తున్నాం. అన్ కండిషనల్ గా మేం ఎన్డీఎలో చేరాం. తెలుగుప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ స్ఫూర్తితో మేం అహర్నిశలు పనిచేస్తున్నాం. తెలంగాణా పార్టీలో పునర్నిర్మాణం చేయాల్సి ఉంది. స్వచ్ఛందంగా ప్రజలేవచ్చి 1.60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. గతంలో తెలంగాణాలో అత్యధిక సభ్యత్వం ఉండేది. తెలుగుదేశం పార్టీపై తెలంగాణా ప్రజల్లో ప్రేమ, అభిమానాలు ఉన్నాయి. తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ సీనియర్ నేతలు బక్కని నరసింహులు, అరవిందకుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి, మీడియా కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ్‌కు చెందినవారే అధ్యక్షులుగా ఉండాలనే రూల్ లేదు

మొదటి పేజీ తరువాయి..

అయ్యారంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. మీడియాతో చిట్‌చాట్ చేసిన కిషన్‌రెడ్డి వివిధ అంశాలపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

మీడియా: చిరంజీవి బీజేపీలో చేరుతున్నారా ?

స్టార్టింగ్‌లోనే AK 47 తో ఫైరింగ్ చేస్తున్నారా(నవ్వుతూ).. సంఘ్ కు చెందిన వారే స్టేట్ ప్రెసిడెంట్ గా ఉండాలనే రూల్, ఇతరులు ఉండొద్దనే రూల్ ఏం లేదు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది. మరో వారం సమయం పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాతే స్టేట్ ప్రెసిడెంట్ నియామకం జరగనుంది. దానిపై జాతీయ పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. స్టేట్ ప్రెసిడెంట్ గా ఎంపీ అవ్వొచ్చు, ఎమ్మెల్యే అవ్వొచ్చు, ఏ పదవి లేని వారు కూడా కావొచ్చు.

### కిషన్ రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడు కాబోతున్నారా?

నేను ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్నాను. జాతీయ అధ్యక్షుడి పదవి విషయంలో పార్టీదే నిర్ణయం. బీఆర్ఎస్ పక్కా ఫ్యామిలీ పార్టీ. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన 50 రోజుల్లోనే సంస్థాగత ప్రక్రియ మొదలైంది. అందుకే కొన్ని యాక్టివిటీస్పై దృష్టి సారించలేకపోయాం. సుమారు 700 మండల కమిటీలకు గాను 650 కమిటీలు పూర్తయ్యాయి. కమిటీ అధ్యక్షులుగా మహిళలు ఎక్కువగా ఉండాలని ప్లాన్ చేస్తున్నాం. 50 శాతం కంటే ఎక్కువ మంది బీసీలకు మండల కమిటీ అధ్యక్షులుగా నియమిస్తున్నాం. 33 శాతం రిజర్వేషన్లను పార్టీలో అంతర్గతంగా అమలు చేస్తున్నాం. మా పార్టీలో కచ్చితంగా ప్రతి 3 ఏండ్లకు ఓసారి సంస్థాగత ఎన్నికలు జరుగుతాయి. గతంలో జిల్లా అధ్యక్షుల నియామకం డైరెక్ట్ గా జరిగేది. ఇప్పుడు అలా లేదు. మండల కమిటీలకు వయస్సు నిబంధన ఉంది.. యువరక్తం మాకు ప్లస్ అవుతుంది. మా బేస్ స్ట్రాంగ్ గా ఉండేందుకు ఇది ఒక కారణం. ఇది ఇతర పార్టీల్లో ఉండదు. అదే మాకు.. ఇతర పార్టీలకు తేడా. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం.. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటాం. లోకల్ బాడీ ఎన్నికల్లో వినిపించే వాయిస్ బీజేపీ మాత్రమే. ఎందుకంటే బీఆర్ఎస్ బిల్లులు పెండింగ్ పెట్టింది.. జీపీ ఫండ్ ను డైవర్ట్ చేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ప్రజలను మోసం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వమే గ్రామాలను అభివృద్ధి చేస్తోంది. శ్మశాన వాటికల నుంచి నరేగా నిధుల వరకు అన్ని కేంద్రప్రభుత్వమే పంచాయితీలకు అందిస్తున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద జీతాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేవు.. వాళ్లు గ్రామపంచాయతీలను ఏం అభివృద్ధి చేస్తారు? కాంగ్రెస్ అప్పుల కోసం ఎదురుచూస్తుంది.

కేసీఆర్ పొంకనాలకు పోయి డబుల్ బెడ్రూం ఇండ్లు కడుతానని మోసం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. తెలంగాణలో 6 గ్యారెంటీలు సక్సెస్ ఫుల్ గా అమలుచేస్తామని ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. ఆయన మాటలు అక్కడ ఎవరు నమ్మరు. ఉచితాలకు వ్యతిరేకమని బీజేపీ ఎన్నడూ చెప్పలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆధారంగా హామీలు ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్రం దివాలా తీస్తుందని చెప్పాం. తెలంగాణలో 7 నెలలుగా వీధి దీపాల ఏర్పాటుకు నిధుల కొరత ఉంది. బీర్, బ్రాందీ అమ్మగా వచ్చిన నిధులను సైతం కాంగ్రెస్ డైవర్ట్ చేసిందంటే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

బైఫర్ కేషన్ యాక్ట్ ప్రకారమే ఏపీకి నిధులు ఇస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కు రూ.11,445 కోట్లు ఇచ్చాం. హైడ్రా కొత్తదేమి కాదు. పేరు మారిస్తే అది కొత్త చట్టమా? చెరువులను కబ్జా చేస్తే చర్యలు తప్పవనేది ముందు నుంచే ఉంది. మెట్రో ఫస్ట్ ఫేస్ లో రూ. 1250 కోట్లు కేంద్రం ఇచ్చింది. అది పూర్తి చేయకుండా అఫ్జల్ గంజ్ లో బీఆర్ఎస్ అడ్డుకుంది. అప్పుడు మజ్లిస్ కూడా మెట్రోను వ్యతిరేకించింది. ఎలా కడతారో చూస్తానని అక్బరుద్దీన్ అన్నారు. అలాంటి వాళ్లే ఇప్పుడు స్టాండ్ మార్చుకుని కట్టాలని కోరుతున్నారు. కట్టడానికి ముందుకొస్తే ఇప్పుడు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తుంది.

బీఆర్ఎస్ RRR లైన్ అలైన్మెంట్‌లో, కాంగ్రెస్ RRR అలైన్మెంట్ లో చాలా మార్పులు ఉన్నాయి. అసద్ ను ముస్లింలే వ్యతిరేకిస్తున్నారు. ఆయన పరిస్థితి పిట్టల దొరలాగా మారింది. మోడీని ఓడిస్తా అన్నాడు. 3 సార్లు పీఎం అయ్యారు. రామజన్మభూమి నిర్మిస్తే అంతు చూస్తామన్నారు. కట్టి చూపించాం. మూసీ సుందరీకరణ జరగాల్సిందే. కానీ పేదల ఇండ్లు కూల్చకుండా చేపట్టాలనేది మా డిమాండ్. మూసీ సుందరీకరణకు కేంద్ర సహకారం ఉంటుంది.

ప్రయాగ్ రాజ్ కు ఫిబ్రవరి 26 వరకు 13 వేల ట్రైన్లు నడుపుతున్నాం. ఫ్లైట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయంటే అది మేము పెంచింది కాదు. బొగ్గు గనుల మంత్రిగా ఆ శాఖకు చెందిన కార్మికులు 6 లక్షల మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వబోతున్నాం. బొగ్గు గనుల వేలం లేకపోవడంతో దుర్వినియోగాయానికి పాల్పడుతున్నారు. బొగ్గు గనుల వేలాన్ని ఆక్షన్ ద్వారా చేపట్టాలనేది సుప్రీంకోర్టు తీర్పు. మైన్స్ నేషనల్ ప్రాపర్టీ. రాష్ట్రాలకు హక్కు ఉండదు. అన్నీ కేంద్రం పరిధిలోకి తీసుకుంటాం.

కాంగ్రెస్ మాకు ప్రధాన రాజకీయ శత్రువు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఎవడో ఏదో అన్న కామెంట్స్ ను మమ్మల్ని అడగొద్దు. ఎవరైనా అలా అంటే చెంప చెళ్లుమనిపించండి. టెక్స్ టైల్ పార్క్ కు ల్యాండ్ కావాలి. రాష్ట్ర ప్రభుత్వం రెడీగా ఉంటే పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించిన 211 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హ్యాండ్ ఓవర్ చేయలేదు. ప్రజల పక్షాన నిలబడి రాష్ట్ర అభివృద్ధి కోసం వందలకొట్ల రూపాయలు ఖర్చు పెట్టి రైల్వే స్టేషన్ లు నిర్మిస్తుంటే, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు తెస్తుంటే, RRR లాంటి పెద్ద ప్రాజెక్ట్‌లు తీసుకొస్తే, నా వార్త మూడో పేజీలో సింగిల్ వార్త వస్తుంది. అదే రేవంత్ రెడ్డి మేడ్చల్ వరకు మెట్రో అనగానే ఆ వార్తను బ్యానర్ వేస్తారు. మేము కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమే కదా పనిచేస్తున్నాం దాన్ని మీడియా గ్రహించాలని కోరుతున్నాం.

3 ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవబోతున్నాం మంచి అభ్యర్థులు బీజేపీ తరఫున పోటీచేస్తున్నారు. కరీంనగర్ స్థానం.. నుంచి పోటీ చేసే వ్యక్తి మల్క కొమురయ్య కార్పొరేట్ వ్యక్తి కాదు. విద్య సంస్థలు పెట్టి పేదలకు విద్య అందిస్తున్నారు. దశాబ్దాలుగా విద్యారంగంలో ఉన్నారు. మా పార్టీ క్యాండిడేట్ నియామకం మా ఇష్టం. రాష్ట్ర అధ్యక్షుడి పోస్టుకు 2 క్రియాశీల సభ్యత్వాలు మస్ట్.

### అధ్యక్ష పదవికి ఈటలకు అవకాశం ఉంటుందా? ఉండదా?

ఈటల మా పార్టీ నుంచి 4 ఎన్నికల్లో పోటీ చేశారు . హుజూరాబాద్ బైపోల్, గజ్వేల్, హుజూరాబాద్ అసెంబ్లీ, మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేశారు. కాబట్టి ఆయన అర్హుడే. కేటీఆర్ 10 స్థానాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సెటైర్లు.. ఆయన సుప్రీంకోర్టు జస్టిస్ అయ్యారంటూ ఎద్దేవా.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



పాలకుర్తి, (వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శనివారం పాలకుర్తిలో సిరిసన్న గూడెం, తీగారం, లక్ష్మీనారాయణ పురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ జెండా నిలుస్తుందని ప్రజలకు భరోసా ఇవ్వాలని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలను గ్రామస్థాయిలో తిప్పికొట్టేందుకు కార్యకర్తలు కార్యోన్ముకులై సిద్ధంగా ఉండాలి తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ లను అందించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈనెల 26 నుండి రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకంలో డబ్బులు జమ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు.
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా పారదర్శకంగా పనిచేస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులను మోసం చేసిన ధరణిని రద్దుచేసి భూభారతిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, భూభారతితో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండలం, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి చొరవ

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కనీస మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నానని తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో 5 వ వార్డు కోకాపేట్ లో రూ.50 లక్షలతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్, 2 శెటర్స్, రూ. 4.5 కోట్లతో యాదవ్ సంగం బిల్డింగ్, రూ.2.2 కోట్లతో రాజీవ్ గృహకల్ప కాలనీలో కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ మెంబర్ యం జైపాల్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ కృష్ణ





మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ బాబు, కౌన్సిలర్స్ అమరేందర్ రెడ్డి, శివారెడ్డి, ఏ.దుర్గేష్, పత్తి ప్రవీణ్ ప్రవళిక, కిరణ్, వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ,చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, మాజీ సర్పంచ్ గండయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బీజే ఎంసీలో రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వేకు
# ప్రజలు సహకరించాలి : కమిషనర్ శరత్ చంద్ర

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల సర్వేకు ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బండ్లగూడ పాత గ్రామం, 9వ డివిజన్ కిస్మత్పూర్ పాత గ్రామం, పదవ డివిజన్ తండాలలో కమిషనర్ సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. దీంతోపాటు 6వ డివిజన్ లోని పద్మశ్రీ హిల్స్ కాలనీ లో, 7వ డివిజన్ లోని నర్సా రెడ్డి నగర్ కాలనీ లో, 12వ డివిజన్ లోని హిమయత్ సాగర్ లలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివరాలను



సేకరించాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తిన సిబ్బందికి తెలియచేయాలని అన్నారు. రేషన్ కార్డుల లబ్ధిదారుల విషయంలో పారదర్శకత ప్రధానంగా అవలంబిస్తున్నట్లు



వివరించారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నలు దిశలా చాటిన మహనీయుడు ఎన్టీఆర్

మొయినాబాద్,18(వార్తా వేదిక సూర్య): తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పలు దిశలను చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎన్టీఆర్ విద్యా సంస్థల డీన్ రామారావు అన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ పరిధిలో గల గండిపేట కుటీరంలో నందమూరితారకరామారావు వర్ధంతిని విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ కుటీరంలో గల స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహానికి విద్యా సంస్థల బృందం, విద్యార్థులు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డీన్ రామారావు మాట్లాడుతూ తెలుగు జాతీ ఆత్మగౌరవాన్ని అందరిలో నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన విశ్వ విఖ్యాత నట సార్వభౌముడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో





డైరెక్టర్ వెంకటేశ్వరావు , ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు
# మరువలేనివి

**ఎన్టీఆర్ కుమారుడు మోహన్ కృష్ణ**

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు సేవలు మరువలేనివని ఎన్టీఆర్ కుమారుడు మోహన్ కృష్ణ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్ కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మోహన్ కృష్ణ మాట్లాడుతూ.. చిత్ర పరిశ్రమలో రారాజుగా వెలుగొందిన ఎన్టీఆర్ ఉమ్మడి ఏపీ సీఎం గాను ఆయన చరిత్రను సృష్టించారని అన్నారు. ఎన్టీఆర్ సీఎం గా అనేక సంస్కరణలను తీసుకువచ్చి అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన అభివృద్ధి నేటికి ఉమ్మడి ఏపీలో కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మోహన్ కృష్ణ కుమార్తె మోహన్ రూప, చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభినేని అనిల్, కార్యదర్శి దొరై, కోశాధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.









# కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం: ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ జనవరి 18(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వమని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం ఆయనా క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది కింద 36 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ...పేదల ఆరోగ్యం పట్ల రేవంత్ రెడ్డి సర్కారు కట్టుబడి ఉందని, అదేవిధంగా ప్రతి పేదవానికి కార్పోరేట్ వైద్యం అందించే దిశగా ప్రయత్నాలు జరగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు యువకులు మహిళలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డు లబ్దిదారులను పరిశీలించిన కార్పొరేటర్

సికింద్రాబాద్ జనవరి 18(వార్త వేదిక సూర్య): సోమాజిగూడ డివిజన్ పలు ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల లబ్ధిదారులను శనివారం



స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్ తదితరులున్నారు.

# నేడు క్యాన్సర్ అవగాహన శిబిరం





గండిపేట్, (వార్త వేదిక సూర్య): క్యాన్సర్ నివారణకు అవగాహన తప్పనిసరి అని కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ మధు దేవరశెట్టి బృందం తెలిపింది. ఈ నెల 19 వ తేదీన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శనివారం వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవగాహన కార్యక్రమాన్ని రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ పద్మశాలిపురం మార్కండేయ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరవుతారని వివరించారు.

# సామ బాబుల్ రెడ్డికి శ్రద్ధాంజలి

**రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి**

ఎల్ బి నగర్, జనవరి 18 (వార్త వేదిక సూర్య): తుర్కయంజాల మున్సిపాలిటీ కోహెడ గ్రామానికి చెందిన సామ బాబుల్ రెడ్డి మృతి చెందడంతో గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి



విచ్చేసి మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చిప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధనరాజ్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ కంబాలపల్లి ధనరాజ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నిరుపేద క్యాన్సర్ బాధితురాలికి మన మోత్కూరు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక చేయూత

**మోత్కూరు,జనవరి 18 వార్త వేదిక సూర్య:** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న మైబెల్లి , అబ్బాస్ నిరుపేద కుటుంబం. మైబెల్లి భార్య అబ్బాస్ ఇటీవల క్యాన్సర్ వ్యాధి రావడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతుంది. ఆమె భర్త మైబెల్లి మన మోత్కూరు వాట్సప్ గ్రూప్ ఆశ్రయించగా..ఇట్టి సమాచారాన్ని మన మోత్కూరు గ్రూప్ పోస్ట్ చేశారు..ఈ గ్రూప్ ఉన్న వివిధ వర్గాల దాతల ద్వారా సేకరించిన డబ్బులను రూ.30 వేలు చెక్కు రూపంలో శనివారం అబ్బాస్ భర్త మైబెల్లి"కి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షుడు మహ్మద్ అలీ ల చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మోత్కూరు వాట్సప్ గ్రూప్ 160 కు పైగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి రాష్ట్రంలోనే సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్ ముందంజలో ఉందన్నారు. సామాజిక సేవ,ఆర్థిక సహాయల్లో మోత్కూరు వాట్సప్ గ్రూప్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు గౌడ్ ,కారుపోతుల వెంకన్న, గౌడ్ ,గంధం శ్రీనివాస్ రావు ముప్ప వెంకట్ రెడ్డి,కొయ్యల కారి నరేందర్, బొల్లెపల్లి శ్రావణ్,ఇండ్ల రాంప్రసాద్,,పురుగుల శ్రీనివాస్, గుండు ప్రసాద్, తమ్మినేని శ్రీనివాస్ రావు, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బుషిపాక నరేశ్,ఆది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### అధికారులకు కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 18 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీకి అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

శనివారం రోజు బీబీనగర్ మండలంలోని రాఘవపురం గ్రామం లో రైతు భరోసా, రేషన్ కార్డు ల జారీ కి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనీ, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. పూర్తి శిఖంలోనే ఉన్న వ్యవసాయ యోగ్యము కాని భూముల గురించి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా వర్తించడం జరుగుతుందన్నారు.

రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి రికార్డులను పరిశీలించారు.ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.




# 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణి

### - కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 188 పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 5944 మంది విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ వారి తరుపున ఉచిత స్టడీ మెటీరియల్స్ ను (హింది, తెలుగు, ఇంగ్లీషు) సంబంధిత ఉపాధ్యాయులచే తయారు చేసి, "దీవీస్" లాబోరేటరీ, వారి ఆర్థిక సౌజన్యంతో ముద్రించడం జరిగినది. ఈ కరదీపికలను కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం నాడుజిల్లా కలెక్టర్ హన్మంతరావు, జిల్లా విద్యాశాఖాధికారి, సత్యనారాయణ విద్యార్థులకు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ధానాలకన్నా విద్యాధానం గొప్పది అని, రానున్న 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సమయం తక్కువగా ఉన్నందున కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. మరియు గతంలో కూడా దీవిస్ లాబొరేటరీ వారు మన పాఠశాలలకు వాటర్ ప్లాంట్స్, స్టడీ మెటీరియల్స్ అందించారని అన్నారు. ముున్ముందు కూడా ఇలాగే విద్యవ్యవస్థకి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని యాజమన్యాన్ని కోరారు. వారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీవిస్ యాజమన్యం తరుపున కిషోర్ కుమార్,గోపి కార్యాలయ సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ పాండు నాయక్ , ఏ సి జి ఈ రఘురాంరెడ్డి , బుక్ డిపో మేనేజర్ రంగారాజన్ , ఎంఈఓ ఎస్ నాగవర్ధన్ రెడ్డి, లక్ష్మీ సెక్టోరల్ అధికారులు జె.శ్రీనివాసులు, రాధ , లింగారెడ్డి , నరహరి ప్రధానోపాధ్యాయులు. రమేష్ , కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**వలిగొండ, జనవరి 18 (వార్తా వేదిక సూర్య):** నేడు మహబూబాబాద్ జిల్లాలోని మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రలో తెలంగాణ ఉద్యమ కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ మల్లం వెంకటేశం గౌడ్ శనివారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడడంలో, తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలను చైతన్యవంతం చేసి తెలంగాణ మహాసంగ్రామాన్ని ముందుండి నడిపించిన కళాకారులు నేడు జరిగే ఆత్మగౌరవ మహాపాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కళాకారు లను ఆదుకోవాలని, కళాకారులను ప్రత్యేకంగా గుర్తించి వృద్ధ కళాకారులకు పెన్షన్లు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేసి ఆంధ్ర పాలకుల దోపిడీని ఎండగట్టిన తెలంగాణ ఉద్యమ కళాకారులు నేడు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమ కళాకారులంతా ఏకమై తమ హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ మహా పాదయాత్రలో పాల్గొని హక్కుల సాధన కోసం ముందుకు నడవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి..

# రోగులకు పండ్లు పంపిణీ

**రామన్నపేట, జనవరి 18(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీని స్థాపించి స్థాపించిన తొమ్మిది నెలలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అఖండ మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల తెలుగు యువత అధ్యక్షులు మిర్జా ఫజల్ బేగ్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వాణ కార్యదర్శి నగరికంటి గణేష్ రామన్నపేట మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు, చేనేత నాయకులు గోషిక చక్రపాణి ,రామన్నపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బల రాములు, కురుమ మహేందర్, సాయిని శేఖర్, గంజి వీరయ్య, గాది జానీ ,నరసింహ , యాదయ్య, ఉప్పల సత్యనారాయణ ,వడ్లకొండ సత్తయ్య ,నరసింహ ,ఐలయ్య, దొంత యాదగిరి, సత్యనారాయణ ,నరసింహ, అనంత చారి ,రాములు తదితరులు పాల్గొన్నారు.








# త్రిబుల్ ఆర్ బాధిత రైతు మృతి


**వలిగొండ జనవరి 18 (వార్తా వేదిక సూర్య):** త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోతున్నామని మనస్తాపంతో రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వర్కట్ పల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం నిర్మించనున్న త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో మండలంలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన నాగవెల్లి చిన లక్ష్మయ్య (75) అను రైతు తనకు ఉన్న 4 ఎకరాల వ్యవసాయ భూమిలో 1 ఎకరం 30 గుంటల భూమి కోల్పోతున్నామని, మా కుటుంబం ఆ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఆయన జిల్లా కలెక్టర్ విన్నవించుకున్నా పరిష్కారం చేయలేదని మనస్తాపానికి గురైనాడు.



ఇటీవల మనస్తాపంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో ఒక కాలు విషంగా మారిందని వైద్యులు గత నెలలో కాలు తీసివేశారు. 20 రోజులుగా మంచాన పడ్డ లక్ష్మయ్య శనివారం మృతిచెందాడు.

# సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకే సర్వే

**వలిగొండ, జనవరి 18 (వార్తావేదిక సూర్య):** వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు గుర్తించడంతో పాటు ,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో లబ్దిదారులను ఎంపిక చేయడం కోసం మండల స్థాయి అధికారుల బృందాలు శనివారం నరసాపురం, ముద్దాపురం, గోల్నేపల్లి, టేకులసోమారం, వలిగొండ, వెల్వర్తి గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాధం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, డిటి పుష్ప, ఆర్ ఐ లు మనోహర్, కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ భార్య మృతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** భువనగిరి పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భార్య శ్రీమతి రోజా (50) ఆసుపత్రిలో చనిపోయారు. ఆమె గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఇటీవల హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం నాడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం తండ్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట: జనవరి 18(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో రామన్నపేట మండల మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం తండ్రి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఆయన వెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ ముప్పిడి దయాకర్ నాయకులు కన్నెబోయిన వెంకటేశం వంగాల యాదయ్య కన్నెబోయిన మల్లేశం బాసాని స్వామి బుర్ర శంకర్ కన్నబోయిన వెంకటేశం తిరుగుడు పరుశరాములు బెక్కంటి లింగస్వామి బాసాని సత్యనారాయణ నడిగోటి వెంకన్న సోమనబోయిన రామచంద్రం తదితరులు పాల్గొనడం జరిగింది.



# తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

**మోటకొండూరు,జనవరి 18 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా క్యూ న్యూస్ కార్యాలయం లో వారిని మర్యాదపూర్వకంగా క్యు న్యూస్ , శనార్తి తెలంగాణ జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు, వుదయం జిల్లా స్టాపర్ సుదగాని నవీన్ గౌడ్, కన్జ్యూమర్ రైట్ కమీషన్ జిల్లా చైర్మన్ సుధగాని ఉదయ్ కిరణ్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.








## ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వేను పకడ్బందీగా చేయాలి

**- అడిషినల్ కలెక్టర్ వీరారెడ్డి**

**మోత్కూరు,జనవరి 18 (వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆడిషినల్ కలెక్టర్ వీరారెడ్డి తహశీల్దార్ రాం ప్రసాద్ కు సూచించారు. శనివారం నాడు మండలంలోని పనకబండ గ్రామంలో ఆయన ఆకస్మికంగా ప్రర్యటించి అక్కడ జరుగుతున్న సర్వేనుపరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.రాంప్రసాద్, మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య, ఎం.పి.డి.ఓ.బాలాజీ, ఏ.ఓ.కీర్తి, ఏ.ఈ. ఓ.తుంగ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ యువజన సంఘం ఎన్నిక

**వలిగొండ, జనవరి 18 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు గంజి అశోక్, సీత శ్రీనివాసులు, అధ్యక్షులుగా



ఎక్కలదేవి సాయి, ఉపాధ్యక్షులుగా సీత మణికాంత్, కార్యదర్శిగా రవ్వ వినయ్, కమిటీ సభ్యులుగా వేముల శ్రీనాథ్, వేముల కిరణ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎక్కలదేవి సాయిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవ్వ నరేందర్, వేముల మణికాంత్, రవ్వ రాజు, పెద్ది శ్రీకాంత్, చిందం వెంకటేశం, వేముల సంతోష్, రమేష్, రవ్వ అరుణ్, సీత ప్రశాంత్, కడవేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి వీడ్కోలు పలికిన కొండగడప గ్రామస్థులు..

**మోత్కూరు,జనవరి 18 (వార్తా వేదిక సూర్య):**

మహారాష్ట్రలోని రోడ్డుప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ప్రేమలత, ప్రసన్న లక్ష్మి, అక్షిత వైద్విక్ నలుగురుమృతి చెందడంతో మోత్కూరు మున్సిపాలిటీ కొండ



గడప గ్రామస్థులు జీర్ణించుకోలేక కడసారిగా మృతదేహాలను చూసి కన్నీటి పర్యంత మైయ్యారు. ఈ ప్రమాదంలో కుటుంబ పెద్ద దిక్కు కృష్ణమూర్తి త్రీవంగా గాయ పడటంతో ఆసుపత్రి డిశ్చార్జి అయ్యి నేడు స్వగ్రామానికి వచ్చారు. ప్రమాదం జరిగి మూడో రోజైన శనివారం సాయంత్రం నలుగురు మృతి దేహాల అంతిమయాత్ర ఊరంతా ఒక్కటై కన్నీటి వీడ్కోలు పలికారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలు

**వలిగొండ, జనవరి 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశాలకు మరియు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాహి సున్నీస బేగం ఒక ప్రకటనలో తెలియజేశారు.



విద్యార్థులు 28 ఫిబ్రవరి 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పీహెచ్సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125/-ఓసి విద్యార్థులకు రూ.200/- ఉంటుందన్నారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష తేదీ13 ఏప్రిల్ 2025 రోజున ఉదయం ఆరవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం ఏడో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉంటుందని అన్నారు.





# ఘనంగా మున్సిపల్ చైర్మన్ రాజు జన్మదిన వేడుకలు

**మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ**

**మున్సిపల్ చైర్మన్ రాజుకు కమిషనర్ నరసింహా రెడ్డి తదితరులు సన్మానం**

**చౌటుప్పల్, జనవరి 18 (వార్త వేదిక న్యూస్):** మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ మొదటి చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ రాజు - సంధ్యా దంపతులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.

మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు చైర్మన్ దంపతులు దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, అభిమానులు, మహిళా సంఘాలు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది చైర్మన్ రాజు - సంధ్య దంపతులను గజమాల, బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఇలాంటి జన్మదిన వేడుకలు ప్రజల మధ్య మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బొడిగే అరుణ బాలకృష్ణ, దండ హిమబిందు అరుణ్ కుమార్, సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్, బండమీది మల్లేశం, తాడూరి శిరీష పరమేష్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, అంతటి విజయ బాలరాజు, పోలోజు వనజ అనిల్, బాబా షరీఫ్, కాంశెట్టి శైలజ భాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.













# పబ్బు రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా దేవాలయంలో పూజలు, స్వాములకు అన్నదానం

**- బత్తుల విప్లవ్ కుమార్**

**చౌటుప్పల్, జనవరి 18 (వార్త వేదిక న్యూస్):**

మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని శివాలయంలో శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం శివ స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పబ్బు రాజు గౌడ్ ఆ మహా శివుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, రాజకీయాలలో ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, మలిగే మల్లేష్ గౌడ్, బొబ్బిళ్ళ రాజేందర్, పబ్బు శ్రీకాంత్, లింగస్వామి, నాగరాజు గౌడ్, మహేష్, బాలగోని శ్రీకాంత్, సాయి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 18 (వార్త వేదిక న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదలకు ఎనలేని సేవలు అందించి పేదల గుండెల్లో గుడి కట్టుకున్నారన్నారు.

ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని లక్ష్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, పాశం రఘుపతి,





తడక కోటేశ్వర్, ముత్యాల పాపిరెడ్డి, చిలువేరు రాజు, నూనె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**దండు మల్కాపురంలో....**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో నందమూరి యువసేన నాయకులు మాజీ వార్డు సభ్యుడు దీప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు బిక్షపతి, రాచర్ల ఈశ్వర్, గుండ్ల లింగస్వామి, సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మహా పాదయాత్రను జయప్రదం చేయాలి: జోగు అంజన్న

**వలిగొండ, జనవరి 18 (వార్తా వేదిక సూర్య):**

నేడు మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ మహా పాదయాత్రను తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ జోగు అంజన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షను నెరవేర్చడమే ధ్యేయంగా మహబూబా బాద్ జిల్లాలోని అనంతారం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మానుకోట ఉద్యమకారుల స్తూపం వరకు ఈ ఆత్మ గౌరవ మహాపాదయాత్ర జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో



జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారు లందరికీ 25వేల రూపాయల పెన్షన్‌తో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి, ఇంటి నిర్మాణాన్ని చేపట్టి అందివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరారు.

# ప్రేమలత, ప్రసన్న లక్ష్మీ , అక్షిత, వైద్విక్ మృతదేహాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**మోత్కూరు,జనవరి 18 (వార్త వేదిక సూర్య):**

మహారాష్ట్రలోని షిరిడి- ఔరంగబాద్ మధ్య గురువారం నాడు రోడ్డుప్రమాదంలో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యామ్ శెట్టి ప్రేమలత, ప్రసన్న లక్ష్మీ, అక్షిత, వైద్విక్ నలుగురు మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే..

ఈ నలుగురు తోపాటు ప్రమాదంలో ప్రేమలత భర్త కృష్ణమూర్తి త్రీవంగా గాయపడటంతో అంత్యక్రియలు ఆలస్యం జరుగు తున్నాయి.

శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి...అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లానాయకులు అవిశెట్టి అవిలమల్లు ,పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, స్థానిక నాయకులు బయ్యని రాజు, ఎర్రబెల్లి యాదయ్య, కస్తూరి వీరస్వామి, కొణతం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.








## విజేతలకు బహుమతులు అందజేత

**నల్లగొండ జిల్లా బ్యూరో, జనవరి 18, వార్త వేదిక సూర్య):** శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి సందర్భంగా నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో కొత్తపేట టీంకు మొదటి బహుమతి, పెర్కకొండారం టీమ్ కు ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి.

ఈ సందర్భంగా శనివారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ యాదవ్,శేఖర్స్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ షెగ్గం శంకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు నూక జానయ్య, దుబ్బ వెంకన్న ,వేముల బాలరాజు, దేవరకొండ నరేష్ ,పుల్లం శంకర్ , క్రీడాకారులు ,నిర్వాహకులు నూక మిత్రసేన్,రమేష్,శివ,వెంకన్న,వీరేందర్,అంజి తదితరులు పాల్గొన్నారు..

## స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుకి నివాళులు

**మిర్యాలగూడ 18 (వార్తా వేదిక సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ టి ఆర్ అంటే తెలుగు వారి ఆత్మ గౌరవం అనే విధంగా వారి జీవితం ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు, నటనలో, ప్రజా సేవలో వారు ఎప్పుడూ అగ్ర స్థానంలో ఉండే వ్యక్తి వారు,అలాంటి మహనీయుడిని వారి వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## సిమెంటు ఫ్యాక్టరీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ



**మిర్యాలగూడ 18 (వార్త వేదిక సూర్య):** దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో పెన్నా సిమెంట్ మైనింగ్ విస్తరణపై నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మైనింగ్ విస్తరణపై మా మద్దతు ఉండాలంటే స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు... అలాగే గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## స్వర్గీయ నందమూరి తారక రామరావు విగ్రహానికి నివాళులర్పించిన నల్లమోతు సాంబశివ రావు



**మిర్యాలగూడ 18 (వార్త వేదిక సూర్య):** స్వర్గీయ శ్రీ. నందమూరి తారక రామరావు గారి 29 వ వర్ధంతి సందర్బంగా మిర్యాలగూడ పట్టణము సాగర్ రోడ్డు నందు గల వారి విగ్రహానికి మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడైన నల్లమోతు సాంబశివ రావు పూలమాల నివాళులు అర్పించారు, ఈ సందర్బంగా వారు చేసిన సేవలను స్మరించుకున్నారులి.. అనంతరం పట్టణములోని ఎన్.టి.ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు మిర్యాలగూడ కమ్మ సంఘం పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యములో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమములో పాల్గొని అన్నం వడ్డించారు.. కార్యక్రమములో కర్నాటి రమేష్, కునాల గోపాల కృష్ణ, పోట్ల వేంకటేశ్వర రావు, ఫణి కుమార్, తిరుమల పాలు సురేష్, కటకురి శ్రీను, పరిమి రామవతరం, అన్నపర్తి గంగాధర్, చిన్నం రమేష్ బాబు, మాశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



### 21న బ్లాక్ టవర్ సెంటర్లో నిర్వహించే

# రైతు మహాధర్నాను జయప్రదం చేయండి

**మహా ధర్నాకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిలు**

**టిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్.**



**నల్లగొండ బ్యూరో,జనవరి 18(వార్త వేదిక సూర్య):** ఈ నెల 21 వ తేదీన ఉమ్మడి జిల్లా రైతుల మహా ధర్నా నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో నిర్వహిస్తామని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్ వెల్లడించారు. నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉదయం పది గంటలకు నల్లగొండ నిర్వహించే మహా ధర్నా లో కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లు ముఖ్య అతిధిలుగా పాల్గొంటారని వెల్లడించారు.

రైతుభరోసా ఒక్క ఎకరాకు 17.500 రూపాయలు ఎగగొట్టారు అని అన్నారు. కరెంట్ సమస్య తీవ్రంగా ఉన్నదని, గ్రామాల్లో ను కరెంట్ కోతలు ఉన్నాయని, సాయంత్రం 5 గంటల నుంచి మళ్ళీ ఉదయం వరకు త్రీ ఫేజ్ రావడం లేదు అని విమర్శించారు. యూరియ కొరత వేధిస్తుంది అన్నారు.ఇలాంటి రైతు మోసాలపై రైతు మహా ధర్నా నిర్వహిస్తున్నాం అని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రైతు మహాధర్నాకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు

బిఆరెస్ పార్టీ ఎల్లపుడు పేదల, ప్రజల పక్షమే అని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అన్ని మోసలే చేస్తుంది అని విమర్శించారు.420 హామీలు ఇచ్చి మోసం. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అన్నారు.ఈ ప్రభుత్వం మెడలు వంచడానికే బిఆరెస్ పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, శ్రేణులు, రైతులు తరలిరావాలి అని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ

ఉమ్మడి జిల్లా లో రుణమాఫీ కానీ వారిని, రైతు భరోసా రాని రైతులు అందరూ తరలి రావాలి కోరారు.

రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా తరలి రావాలి అని అన్నారు. ప్రశ్నిస్తే దాడులు, కేసులు పెట్టి వేధిస్తూన్నారు అని విమర్శించారు. ఇటీవల మేము ప్రభుత్వన్ని ప్రశ్నిస్తే భువనగిరి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు అని అన్నారు. అధికారులు సైతం నిస్పక్ష పాతంగా పని చేయాలి. రైతు మహాధర్నా ను విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి జెడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చిరుమర్తి లింగయ్య కంచర్ల భూపాల్ రెడ్డి కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బెల్లం మల్లయ్య యాదవ్ నోముల భరత్, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, .కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు.. కటికం సత్తయ్య గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర సుధాకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ ధోటి శ్రీనివాస్,.. మాజీ జెడ్పిటిసిలు.. తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి,.. నల్గొండ, కనగల్ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు.. దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య..పల్ రెడ్డి రవీందర్ రెడ్డి.. కౌన్సిలర్ మారగోని గణేష్.. కో ఆప్షన్ సభ్యులు..కొండూరు సత్య నారా యణ, జమాల్ ఖాద్రి.. నాయకులు.. మైనం శ్రీనివాస్,లోడంగి గోవర్ధన్,రావుల శ్రీనివాస రెడ్డి,గాదె రాంరెడ్డి,సయ్యద్ జాఫర్,మెరుగు గోపి,తవిటి కృష్ణ, కందుల లక్ష్మయ్య, మెందు మణిపాల్ రెడ్డి, బోధనం వెంకట్ రెడ్డి, నారగోని నర్సింహా, కోట్ల జైపాల్ రెడ్డి,దొడ్డి రమేష్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పోరాటాల సారధి సిపిఐఎం

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపు**



**నల్లగొండ బ్యూరో,జనవరి 18(వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసారు . ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, లక్ష్మయ్య, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, యాదగిరి, సైదులు, గోపాల్, లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి మీ కలలకు ప్రాణం పోయండి

**- తోకల సుధారాణి**

**నల్లగొండ జిల్లా బ్యూరో,జనవరి 18(వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షకులు క్లీన్ హోం- గ్రీన్ హోం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు సహ ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ ఏపీ లింగోటం ఆధ్వర్యంలో గతంలో 36వేల చెట్లు నాటి సంరక్షిస్తూ ప్రస్తుతం ఈ సంవత్సరంలో రోజు ఐదు పండ్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో ఈరోజు 18 వ రోజు 15 పండ్ల మొక్కలు నల్గొండ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి 15 పండ్ల మొక్కలు నాటనైనది. నాటిన ప్రతి మొక్కను ప్రజలే రక్షించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయనైనది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తోకల సుధారాణి మాట్లాడుతూ అదిమల్ల మణి రాజు ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి చేస్తూ మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం గత 7 ఏడు సంవత్సరాల నుండి విరివిగా మొక్కలు నాటుతూ ఇప్పటి వరకు 36 వేల మొక్కలు నాటి సంరక్షిస్తూ, ఈ సంవత్సరం పక్షులు, జంతువులు,మనుషుల కోసం ప్రతిరోజు 5 పండ్ల మొక్కలు నాటలని నిర్ణయించుకుని ముందుకు పోతున్న సందర్భంగా వారిని అభినందిస్తున్నాను .ప్రతి ఒక్కరము మనిషికి



ఒక మొక్క నాటి సంరక్షించాలని అధ్యాపకులను మరియు విద్యార్థులను కోరినారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం



పాటుపడుతున్న ఆదిమల్ల మణి రాజును ఘనంగా శాలువాతో సన్మానించారు.





# ప్రతి ఎకరానికి సాగు నీటి అందిస్తాం..

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ టౌన్, జనవరి 18(వార్త వేదిక సూర్య):** ప్రతి ఎకరానికి సాగు నీటిని అందించడమే లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.

శనివారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అధికారులు, స్థానిక రైతులతో కలిసి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి సహ కారంతో అయిటి పాముల లిఫ్ట్ మంజూరు అయ్యింది అన్నారు. ఈ ప్రాజెక్టును 8 నెలల్లో పూర్తి చేసుకుందాం, ఈ ప్రాజెక్టు ద్వారా 8 వేల ఎకారాలను నీరు అందిస్తాం, దశాబ్దాల కళ ఈ ప్రాజెక్టు గతంలో నిమ్మతోటలను బ్రతికించు కోవటానికి ట్రాక్టర్ లతో నీల్లు తెచ్చి సాదుకున్నాం...

ఇకపై ఆ కష్టం రావొద్దు...రైతులు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న అన్నారు. ఇక్కడ కేవలం 2 ఎకారల ల్యాండ్ ఇష్యూ మాత్రమే మిగిలింది, అది రెండు మూడు రోజుల్లో పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం అన్నారు.

త్వరలో నీటి పారుదల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదగా పనులను ప్రారంభిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తిరుమలలో వరుస దుర్ఘటనలపై
# కేంద్ర ప్రభుత్వం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యంర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

### తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి

**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):** రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా పూజారి కాంకేర్- మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. బీజాపుర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.



## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుంద న్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసు కోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

## పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

### గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):**
పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.

## ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం

**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):**
ప్రతాప్ నగర్‌లో ప్రభుత్వ స్థలంలో సామాజిక భవనం త్వరలో నిర్మిస్తామని మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. శనివారం ప్రతాప్‌నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా సామాజిక భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. త్వరలో రూ. 50 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. దానికి సంబంధించిన డిజైన్లను తయారు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన సమస్యలను తెలుసుకున్నారు. ప్రతాప్ నగర్‌లో నాలుగు గల్లీల్లో కొత్త రహదారులు అవసరమని వారికి స్థానికులు విన్నవించారు. అన్ని రకాల అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు బి.మల్లేశ్ యాదవ్, కాలనీ నాయకులు ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.






# కుంభమేళాలో జనసందోహం

### పుణ్యస్నానం ఆచరించిన రాజనాథ్ సింగ్

**ప్రయాగ్‌రాజ్,జనవరి18(వార్త వేదిక సూర్య):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్ మేళా'లో జనసందోహం పెరుగుతోంది. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. సాధులు, సంతులు, విదేశీ భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారంనాడు కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యుమున, సరస్వతీ నదుల సంగమమైన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. గంగా హారతిలో పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవంలో ఇంతవరకూ దేశ, విదేశాలకు చెందిన 7.3 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.మహాకుంభోత్సవం పాల్గొనడం భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశం భావిస్తున్నట్టు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'భగవంతుడు నాకీ మహదవకాశం ఇచ్చారు. ఈరోజు సంగమంలో స్నానం చేశాను. జీవితం ధన్యమైందని అనిపించింది. సనానత ధర్మ ఆధ్యాత్మిక అనుభవానికి, భారతీయ సంస్కృతికి ప్రతీక ఈ ఉత్సవం. సామాజిక సామరస్యత, సనాతన ధర్మ ఆధ్యాత్మికత, శాస్త్రీయతలను గంగా, యమునా, సరస్వతి సంగమం చాటుచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా విశేషంగా పాల్గొంటున్న ఈ అతిపెద్ద ఉత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించి తీరాలి. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు' అని ఆయన చెప్పారు. ఈాజ్‌నాథ్ సింగ్ వెంట బీజేపీ ఎంపీ సుధాన్సు త్రివేది, పలువురుపార్టీ నేతలు మహాకుంభ్‌లో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలకు 45 కోట్ల మంది వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనాగా ఉంది. తొల రెండు రోజుల్లో 5.20 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు.





# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

### మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
### పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
### కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

**న్యూఢిల్లీ,జనవరి18(వార్త వేదిక సూర్య):**
కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.

024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా
మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం - 1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం




పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

## హౌసింగ్ బోర్డు భూములను
# అమ్మేందుకు రంగం సిద్ధం

### స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు
### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):** అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసిందని బిఆర్ఎస్ మండిపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ప్లాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ప్లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్
అథారిటీ (హెచ్ఎం డీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ప్లాట్లు (100-500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు.
వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ప్లాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్లాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ప్లాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ప్లాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ప్లాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది. ఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ఎ÷లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది.
నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడింది. ఈ లోటును స్థలాలు, ప్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.

## పదేళ్లుగా గుర్తుకు రాని రైతులపై మొసలి కన్నీరు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జనవరి18(వార్త వేదిక సూర్య):**
రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బీఆర్ఎస్ చేయనివి, చేసినట్టు తమప్రభుత్వం ఏమి చేయనట్లు పదేపదే మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. -రైతు బంధు పేరుతో రైతాంగాన్ని దగా చేసిన బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దొంగదీక్షలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని రైతులపై ఈ రోజు బీఆర్ఎస్ నాయకులకు మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. ప్రతి పంట కాలంలో రైతుబంధు ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పటి వరకు ఇచ్చారో గుర్తుచేసుకోవాలని సూచించారు. రైతుబంధు పేరు చెప్పి పంటల భీమా, వ్యవసాయ యాంత్రికరణ పథకాలకు తిలోదకాలు ఇచ్చింది బీఆర్ఎస్ నాయకులు కాదా ? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసంతో కుదేలైన ఆర్థిక పరిస్థితులను తాము క్రమంగా చక్కబెట్టుకుంటు రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటు, ఒక్కొక్క పథకాన్ని అమలుచేస్తున్నామని మంత్రి తుమ్మలు వెల్లడించారు. గ్రామీణ ప్రజలు రెండు పర్యాయలు ఎన్నికలలో బిఆర్ఎస్‌ని తిరస్కరించారని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే మంచిదని మంత్రి తుమ్మల హితవు పలికారు.



# ‘లైలా’ ఇచిపాడ్ టీజర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లైలా’. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. సోను మోడల్, లైలాగా విశ్వక్‌సేన్ రెండు డిఫరెంట్ లుక్స్ బజ్ క్రియేట్ చేశాయి. మొదటి సింగిల్ కూడా అద్భుతమైన స్పందనను వచ్చింది. మేకర్స్ లైలా ఇచిపాడ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ విశ్వక్సేన్ పాత్ర ద్యుయాలిటీని ఎక్సయిటింగ్ గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతను సోను మోడల్, లైలా కనిపించారు, ఇద్దరు డిఫరెంట్ పర్సనాలిటీస్ గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్ కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ వుంది, ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడటం అక్కడ మగవాళ్ళకి నచ్చదు. సోను చరిస్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది, ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది.

## ఉత్కంఠభరితంగా ఐడెంటిటీ థ్రిల్లర్

# త్రిష ‘ఐడెంటిటీ’



అఖిల్ బాయ్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025 లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. అయితే ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఆద్యంతం అనేక మలుపులు తిరుగుతూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితంగా ప్రేక్షకులు కల్లప్పగించి చూసే విధంగా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఐడెంటిటీ ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.



## “డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్”

# ఏ ఓటీటీలోనో తెలుసా?

డ్యాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1 ఓహా ఓటీటీలో సూపర్ సక్సెస్ అయ్యింది. ఈ షో మీద ఉన్న క్రేజ్ తో ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ను అనౌన్స్ చేసింది ఆహా ఓటీటీ. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షో కు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హెూస్ట్ లు గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్ లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ గురించి లిఆహా కంటెంట్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూలి - డ్యాన్స్ మీద ఉన్న ప్యాషన్ ను, డ్యాన్స్ చేయడంలో ఉన్న టాలెంట్ ను డ్యాన్స్ ఐకాన్ సెలబ్రేట్ చేసింది. ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్‌తో మరింత వైడ్ రేంజ్‌లో ఆడియెన్స్ ను ఎంటర్ టైన్ చేయబోతున్నాం అన్నారు.



# మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్నిచిత్రాలు వస్తాయి: ముత్యాల సుబ్బయ్య

ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే సెన్సార్ కార్యక్రమాలు సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న థియేటర్లలో విడుదల చేస్తున్నామని హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, “దర్శకుడిగా 50 చిత్రాలు తీశాను. అయితే సొంత చిత్ర నిర్మాణం మునుపు ఎన్నడూ చేయలేదు. మా పెద్ద అబ్బాయి అనంత కిషోర్ నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న అభిరుచి మేరకు ఈ సినిమాను సొంతగా నిర్మించాం. తల్లికి ఎన్ని నిర్వచనాలు ఇచ్చినా సరిపోవు.

అలాంటి తల్లి సబ్జెక్టును తీసుకుని, పాత్రలకు తగ్గ నటీనటులనే ఎంచుకుని ఈ సినిమాను తీశాం. చూస్తున్న ప్రేక్షకులు కథలో, పాత్రలలో పూర్తిగా నిమగ్నమయ్యేవిధంగా సినిమా వచ్చింది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి” అని అన్నారు.

# రాజా సాబ్”, “హరి హర వీరమల్లు” షూటింగ్స్‌తో బిజీగా ఉన్న నిధి



యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్ లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారింది. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్ లతో బిజీగా ఉంది నిధి. హరి హర వీరమల్లు చిత్రీకరణ విజయవాడలో జరుగుతోంది. ఉదయం 6 గంటల నుంచే షూటింగ్ ప్రారంభమవుతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరి హర వీరమల్లు షూటింగ్ లో పాల్గొంటున్న నిధి అగర్వాల్ విజయవాడ నుంచి హైదరాబాద్ కు తిరిగి వచ్చి ఇక్కడ సాయంత్రం రాజా సాబ్ చిత్రీకరణలో జాయిన్ అవుతోంది. ఇలా ఒక రోజులో ఈ రెండు సినిమాల షూటింగ్స్ చేస్తూ తీరిక లేకుండా ఉంది నిధి అగర్వాల్. హరి హర వీరమల్లు సినిమా ఒప్పందంలో భాగంగా తనకు ఈ మధ్యలో వచ్చిన మూవీస్ కు సైన్ చేయలేక వదిలేస్తోంది నిధి అగర్వాల్. అయితే హరి హర వీరమల్లు సినిమా తనకు కోల్పోయిన మూవీస్ కంటే ఎక్కువగా గుర్తింపు, విజయాన్ని తీసుకొస్తుందని ఆమె నమ్ముతోంది. నిధి అగర్వాల్ మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుపుతోంది.

# 22న అనంతపురంలో ‘డాకు మహారాజ్’

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన చిత్రం ‘డాకు మహారాజ్’. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో ‘డాకు మహారాజ్’ను నిర్మించారు. ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక




పాత్రలు పోషించారు. ‘డాకు మహారాజ్’ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, “నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామతల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్. వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. ‘డాకు మహారాజ్’ కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు. ఎస్.ఎస్.థమన్ కాదు, నందమూరి థమన్ అంటున్నారు. నేనైతే ఇప్పటినుంచి ఎన్.బి.కె. థమన్ అని నామకరణం చేస్తున్నాను. అనంత శ్రీరామ్, కాసర్ల శ్యామ్ అద్భుతమైన సాహిత్యం అందించారు. అఖండ తర్వాత నా కాంబినేషన్ లో ప్రగ్యా జైస్వాల్ నటించిన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించడం సంతోషంగా ఉంది. అందం, టాలెంట్ కలగలిపిన నటి శ్రద్ధా శ్రీనాథ్. ఈ సినిమాలో బరువైన పాత్రలో అద్భుతంగా నటించింది. మా నిర్మాత వంశీ నా అభిమాని.

ఈ సినిమాలో కొత్త బాలకృష్ణను ఆవిష్కరించాలని ఆయన కల కన్నారు. అన్ని క్రాఫ్ట్ మీద మంచి గ్రిప్ ఉన్న నిర్మాత వంశీ. అటువంటి నిర్మాత నా అభిమాని కావడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎన్నో అద్భుతమైన సినిమా తీశారు. మునుముందు మరిన్ని అద్భుతమైన సినిమాలు తీయాలని ఆశీర్వదిస్తున్నాను. అలాగే వేద అద్భుతంగా తన పాత్రను పోషించింది. మంచి సినిమాకి మంచి రివ్యూలు ఇచ్చి ప్రజల్లోకి తీసుకెళ్లిన పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు” అన్నారు.



# శివుని ఆజ్ఞతో ‘కన్నప్ప’

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ‘కన్నప్ప’ చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌ను బెంగళూరులో ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. విష్ణు మంచు మాట్లాడుతూ.. ‘కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ గారు కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్ కే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**